# సరదాకిష్యూత్సు

సి.వి. సర్వేశ్వర శర్మ
సి.యస్. సోమయాజులు

సాంబయ్య తీవిగా ముందు నడుస్తున్నాడు. అయిదారుగురు అనుసరిస్తున్నారు. నడుస్తూ నడుస్తూ పెద్దగా మాట్లాడుతున్నాడు. వెనకాల వారు వింటున్నారు.

బస్సుస్టాండు నుండి మొదలయిన నడక వందగజాల వరకూ సాగింది. సాంబయ్య ఇల్లు వచ్చింది. పాతకాలపుకొంప. పెద్ద పెద్ద అరుగులు. చెక్కు చెదరని దూలాలు. సరంబీతో ఉన్న పెంకుటిల్లుగా ఉంది.

అరుగు మీద కుర్చీలు ఉన్నాయి. సాంబయ్య ఇల్లు చేరే సరికి పనికుర్రాడు నీళ్ళు ఇచ్చాడు. కాళ్ళు కడుక్కున్న సాంబయ్య అరుగు మీద కుర్చీలో కూర్చున్నాడు. వచ్చిన వారందరూ తలొక కుర్చీలో కూర్చున్నారు.

'చంద్రయ్యగారు. మీకు తెల్దం లేదుగాని! జిల్లా లెవెల్లో చచ్చేంత రాజకీయం నడుస్తోంది. మీ బావమర్ది కాంట్రాక్టు ఇషయం యింజనీరుతో సెప్పాను. 'తస్సాగొయ్య అదెంత సాగదీసాడో తెలుసా? యవ్వారం' సాంబయ్య ఆగాడు.

అందరూ ఆసక్తిగా వింటున్నారు.

'ఒరేయ్! అర్జిగా! బేగే కాపీలు పట్రారా!' ఇంట్లోకి వినిపించేటట్టు సాంబయ్య అరిచాడు.

'మీరు కూకోండి. ఒక్కడుగులోని కెళ్ళొస్తాను. వచ్చి మాట్లాడతాను' సాంబయ్య కుర్చీలోంచి ఇంట్లోకి వెళ్ళాడు.

గోపాలం ఆ ఇల్లు పరికించి చూస్తున్నాడు. ఎదురుగా మంచినీళ్ళ చెరువు వుంది. తను కూర్చున్న అరుగులకు ఆనుకుని ఇల్లులేదు. గోపాలం ఎదురుగా కిటికీ ఉంది. ఆ కిటికీ లోంచి చూస్తే దూరంగా ఉన్న అసలు ఇల్లు కన్పిస్తోంది.

ఇంటికి ముందు ప్రహరీగోడకు బదులు బయటకు అరుగులు లోపలి వైపున చాలా మంది కూర్చునేందుకు వీలైన వసారావంటి ఏర్పాటుతో ఉంది ఇంటి ముందున్న నిర్మాణం.

గాజులు చప్పుడు వినిపించింది. కిటికీలోంచి చూస్తున్న గోపాలానికి ఆమెకన్పించింది. ఆమె చూడడానికి ఎంతో బాగుంది. చదువుకున్నామెలాగుంది.

మర్యాదగా ఉండదని గోపాలం చూపు మరల్చాడు. గోపాలాన్ని గమనించిన వీరయ్య అదోలా నవ్వాడు. గోపాలానికి మళ్ళీ ఆమెను చూడాలన్పించింది. దృష్టి అటు వైపు తిప్పాడు. కాని ఆమె ఇంట్లోకి వెళ్ళిపోయింది.

ఆమె ఎవరు? సాంబయ్యకు ఏమవుతుంది? వీరయ్య ఎందుకు అదోలా నవ్వాడు? గోపాలానికి తెలుసుకోవాలని ఉంది. అపరిచిత మనుషుల మధ్య ఎలా అడుగుతాడు. మెల్లిగా అసలు సంగతి తెలుస్తుందని సమాధాన పడ్డాడు.

కాఫీలు వచ్చాయి. అందరూ తాగారు. నిశ్శబ్దం. ఎవరూ మాట్లాడడం లేదు. అరగంట కూర్చున్నారు. సాంబయ్య వచ్చాడు. మంచి వాసన వేసింది. ప్రయాణ బడలిక తీరేందుకు బహుశా ఏదో ఖరీదయిన సబ్బుతో స్నానం చేసివచ్చాడు.

'అందరకూ కాఫీలు అందాయా?' సాంబయ్య అడిగాడు. తలూపారు. సాంబయ్య కూర్చున్న కుర్చీ వెనుక కిటికీఉంది. కిటికీ తలుపులు మెల్లిగా మూసుకుంటున్నాయి. గోపాలం గమనిస్తున్నాడు. సాంబయ్యలో ఏదో ఆవేశం చోటు చేసుకుంటోంది. గొంతు సవరించుకుంటున్నాడు. మీసాలు దువ్వుకుంటున్నాడు.

'మాగొప్ప థైరయిపోయాను' ఒళ్ళు విరచుకుంటూ అన్నాడు. 'ఒకపనా? ఒకగొడవా? లక్మయ్యగాడి కోర్టు గొడవ మొదలు మన పెంటయ్య గాడి కొడుకు ఉద్యోగం ఇషయం దాకా అన్నీ చూడాల్సిందే గదా! ప్రజాసేవ తప్పుద్దామరి!'

'తమరు ఊళ్ళో లేకపోతే ఊరు చిన్నబోయిందయ్యగారు. మీ కోసం ఎంత మందొచ్చారో బాబుగారు' దూరంగా నుంచుని ఉన్న అర్జిగాడు వినయంగా తన దొరను చూసి మురిసి పోతూ అన్నాడు.

'వత్తారా! ఎవడు పని సేయ గలిగితే ఆడి చుట్టూ జనం సేరతారు' దర్పంగా అన్నాడు సాంబయ్య.

'ఆమధ్య సత్తిగాడొచ్చి ఎలక్షనులో నిలబడ్డానికి పార్టీ టిక్కట్టు ఇప్పించమని తెగ గోలసేసాడు. ఆడికి పెద్ద బ్యాగ్రౌండులేదు. తప్పదని కాళ్ళట్టేశాడు' సాంబయ్య ముక్కుపుట లెగరేస్తూ చెప్పాడు.

'మీకు సాధ్యం కానిది ఏముంది? నందిని పంది చేయగలరు పందిని నంది చేయగలరు' చంద్రయ్య కొంచెం ఊతం ఇచ్చాడు.

'తప్పుద్దా మరి. ఆడి కోసం మొత్తం లిస్టు మార్పించాలి సొచ్చింది' సాంబయ్య మాటల్లో గర్వం కన్పించింది.

కిటికీ వెనకాల గాజులు చప్పుడు వినిపించింది. సాంబయ్య హుషారెత్తి పోతున్నాడు. గోపాలం అర్థం కానట్టు వింటున్నాడు.

'మీరనుకున్నంత తేలిగ్గా జరిగిందా? జిల్లా లెవెల్లో ఎగస్పార్టీ వాళ్ళకి గొప్ప పలుకుబడి ఉంది. ఆళ్ళు పార్టీ టికెట్ కొట్టేసేందుకు పథకం ఏశారు

సాంబయ్య చెబుతున్నాడు. అందరూ వింటున్నారు.

'ఆడు మన పార్టీకాదు. ఎగస్పార్టీవాడు.

టిక్కట్టు ఇవ్వొద్దని హెచ్చరించాను ఇంటారా? హైదరాబాద్ ఫోను కొడతానన్నాను లొంగారా? పార్టీ పెద్దలతో డైరెక్టుగా ఇషయం సెబుతానన్నా'

'అప్పుడూ వినలేదాండి?' అమాయకంగా అడిగాడు చక్రవర్తి మాష్టారు

'మరిచి పోయానండి కబుర్లలో పడి. మాష్టారు మీ బదిలీ ఇషయం సెప్పా మీపనయిపోతుంది ఇహ మీరు నిచ్చింతగా ఉండొచ్చు'

'ఏం చప్పారండి. బదిలీ చేయమనాండి' చక్రవర్తి బెదురుగా అడిగాడు

'ఏందయ్యా' అలా బెదిరిపోతావ్' మీరేం సెప్పారో నేను అదే సేసాను' సాంబయ్య కోపంగా చకవర్తికేసి చూసి అన్నాడు

'బదిలీ ఆపుచేయించమని ' చక్రవర్తి నసుగుతూ అన్నాడు. 'ఏం పంతులువయ్యా? మీరేం పాఠాలు సెబుతున్నారండా? కంగారు పడితే సరిపోద్దా? అదే ఇషయం సెప్పాను. సరా?'

'సాంబయ్యగారు తల్చుకుంటే ఏముంది ఏపనైనా అయిపోతుంది' చంద్రయ్య సందు చూసుకుని తన విషయం గుర్తుకు వస్తుందని అన్నాడు

'అదంతా మీ యభిమానం మొత్తానికి ఆ యింజనీరు ఎంత బెటకాయించినా సివరకు నాయవ్వారం తెల్సి ఒప్పుకోక తప్పలేదు'.

సాంబయ్య మాటలకు చంద్రయ్య ముఖం వికసించింది

'ఆకాంట్రాక్టు మీ బామ్మరిదికి వస్తుంది'

'మరి టెండర్లలో తక్కువ కొటేషన్ సంగతి చెప్పారా?' చంద్రయ్య ఉత్సుకతతో అడిగాడు

సాంబయ్యకు చిరాకు వేసింది గంబీరంగా అయిపోయాడు

'మీకు పనయిందంటే సంపేత్తారేంటయ్య అదెలా? యిదెలా? పనిముఖ్యమా? ఇషయం ముఖ్యమా?'

చంద్రయ్య మారు మాటాడ లేకపోయాడు కాసేపు ఎవరూ మాట్లాడలేదు

'మాతమ్ముడు కొడుకు ఉద్యోగం సంగతి తెలుసుకుందామని వచ్చాను' భద్రయ్య మెల్లిగా చెప్పాడు

'అయ్యిందయ్యా' దాని సంగతి పూర్తయ్యింది సెప్పాను యివరాలన్నీ నీకూడా సెప్పమంటే సెపుతాను ఏం సేత్తాం ప్రజాసేవ తప్పద్దామరి' సాంబయ్య నవ్వుతూ అంటున్నాడో, కోపంతో అంటున్నాడో తెలియటం లేదు అక్కడ కూర్చున్న వారికి

వీరయ్య కలుగ జేసుకుని చెప్పడం ప్రారంభించాడు 'నిన్న సాయంత్రం తమరు వస్తారని ఈ వేళ మీదర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చారు వీళ్ళంతా ఉదయం మీరు రాలేదని తెల్సింది మీదర్శనం చేసుకుని వెళ్ళొచ్చుకదా అని మీకోసం బస్సుస్టాండులో



ఎదురు చూస్తూ ఉండి పోయాం'

'పని నిన్నటికి పూర్తి కాలేదు రాత్రి పొద్దు పోయాకా అఫీసరొచ్చాడు మీ స్కూల్లో లెక్కల మాష్టర్ని ఎయ్యమని సెపొచ్చాను' సాంబయ్య చెబుతూ గోపాలం ఎవరన్నట్లు చూసాడు

'వరుసకు నాకు తమ్ముడవుతాడు మా పెదతండ్రి గారబ్బాయి'

గోపాలం నమస్కరించాడు సాంబయ్య తల పంకించాడు 'గతంలో మీగురించి విన్నాను ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాను' గోపాలం మాటలకు సాంబయ్య సంతోషంగా ముఖం పెట్టాడు

'ఇందాకా ఎవరి విషయమో టిక్కట్టు గురించి



చెప్పారు అప్పుడేం జరిగిందండి' కుతూహలంగా అడిగాడు గోపాలం

'ఏం సెప్పమంటారు" ఎక్కడ వాత పెట్టాలో అక్కడ వాత పెడితే గాని పనిజరగలేదు'

'ఎవరికి వాత పెట్టాల్సి వచ్చిందండి?' గోపాలం అమాయకంగా అడిగాడు

గోపాలం కేసి చూసి అమాయకుడు అనుకున్నాడు సాంబయ్య కిటికి వెనుక గాజులు చప్పుడు వినిపించింది

'ఇంకెవరికి పెడతాం జిల్లా పెద్దకే పెట్టాల్సి వచ్చింది' చాలా దర్జాగా ఉంది సాంబయ్య మాటతీరు

'మీ పార్టీ జిల్లా పెద్ద రాఘవగారంటే మంచి పలుకుబడి గలిగిన మనిషి ఆయన్ని మీరు ఓడించగలిగారంటే చాలా గొప్ప విషయం' గోపాలం అన్నాడు

సాంబయ్యకు తన గొప్పదనం గుర్తించినందుకు ఇష్టంగా ఉన్నా రాఘవను పొగడడం ఏమాత్రం నచ్చలేదు.

'అది ముఖం పలుకుబడి' అది సంగతి మీకేటి తెలుస్తాది. దూరాన్న ఉన్నాడు కాబట్టి ఏదో అనుకుంటున్నారు ఆడు సుద్ద లంచగొండి. దానికి తోడు తాగుబోతు మొన్నటికి మొన్న నేను అడ్డుకోపోతే ఎగిరిపోయేవాడు' సాంబయ్య గుక్క తిప్పుకోకుండా చెబుతున్నాడు.

కిటికీ వెనకాల గాజులు చప్పుడు సాంబయ్యకు గిలిగింతలుగా ఉన్నాయి

'అంత తప్పుడు పని ఆయన ఏమి చేశారండి?' గోపాలం అయోమయంగా అర్ధంకాని వాడిలా అడిగాడు

'ఆడికి బుర్ర ఉంటే కదా? మంచి పనికి తప్పుడు పనికి తేడా తెలీడానికి అసలు నన్నుండమన్నారు జిల్లా పెద్దగా ఆడు సేసిన పదవిలో నాకుంత బుద్ధి కాలేదు' సాంబయ్య తన అభిప్రాయం చెప్పాడు

'మీకు పార్టీకట్టుబాటు ఉంటుంది కదా" గోపాలం అడిగాడు

'అందుకే ఇన్నాళ్ళున్నాడు. ఆడి మీద అవిశ్వాసం పెకటించేత్తారు ఇలాంటోళ్ళు రాజకీయంలో నిలబడలేరు' నిక్కచ్చిగా చెప్పేసాడు సాంబయ్య

'శానా బడలికగా ఉంది మళ్ళీ కలుద్దాం' ఎందుకో ఉన్నట్టుండి సాంబయ్య అన్నాడు 'సాయింతరం రండి మీ పనులు సంగతి సెపతాను' మిగిలిన వాళ్ళతో చెప్పాడు

వీరయ్య, గోపాలం రోడ్డు మీదకు వచ్చారు గోపాలం అడిగాడు సాంబయ్యకు సంభందించిన కొన్ని సంగతులు వీరయ్య చెప్పాడు. పల్లెటూరు పట్నంకాని ఆ ఊళ్ళో నలుగురికి దిక్కయిన రాజకీయనాయకుడు సాంబయ్య. చుట్టు పక్కల పల్లెటూళ్ల వారికి పని ఏధైనా కావాలంటే సాంబయ్య దగ్గరకు వస్తారు

సాంబయ్యకు పరపతి ఎంత ఉందోగాని ఎవరకూ తెలియదు కొంతమందికి మాత్రం పనులు చేయించుకుని వస్తాడు. నిశాని చదువుకుని ఉంటే చాలా ఎత్తుకు ఎదిగి ఉండేవాడని అతనితో బాగా పరిచయం ఉన్నవారు అంటారు

సాంబయ్యకు ఆడవారంటే చాలా ఇష్టం కొంతమంది స్త్రీలు అతనికోసం వస్తూ ఉంటారు ఎందుకు వస్తారో? ఏమి జరుగుతుందో ఏమి ఎవరకూ తెలియదు

ఆడా మగా చేరువుగా ఉన్నారంటే అనేక కథలు, పుకార్లు పుట్టించడం మన సమాజం బలహీనత. సాంబయ్య ఏ స్త్రీకి అన్యాయం చేసినట్లు మాత్రం ఎప్పుడూ వినలేదు

'కిటికీ తలుపు దగ్గర చేరిన స్త్రీ ఎవరు?' గోపాలం అడిగాడు

'సాంబయ్య చదువుకోలేదు. ఆమె చదువుకుంది ఎలా స్నేహం కల్సిందో ఇద్దరకూ స్నేహం కల్సింది వారిద్దరి మధ్య ఏమి సంబంధం ఉందో ఎవరకూ తెలియదు ఆమెకు సాంబయ్య మాటలంటే ఇష్టం ఆమె వింటోంటే సాంబయ్య ఆమెకు తన గొప్పదనం తెలియాలని ఒళ్ళు తెలియకుండా మాట్లాడతాడు' వీరయ్య చెప్పాడు

'ఒక్కొక్క మనిషికి ఒకొక రకం సరదా' గోపాలం అన్నాడు

★ ★ ★ ★ ★

ఆ ఊరి పెద్దలు చాలామంది హడావుడిగా సాంబయ్య ఇంటికి చేరారు సాంబయ్య తలస్నానం చేసి అరుగు మీదకు వచ్చాడు పెద్దల్ని చూసి 'ఏమిటి విశేషం?' అడిగాడు

విశ్వమాత దిన పత్రిక చూపించారు సాంబయ్యకు అర్ధం కాలేదు. వచ్చిన పెద్దల్లో ఒకాయన పత్రికలోని పెద్ద అక్షరాలకేసి వేలు పెట్టి చూపిస్తూ చదవ సాగాడు

'జిల్లా రాజకీయాల్లో పెద్ద మార్పు : జిల్లా పెద్ద రాఘవకు పదవిగండం – త్వరలో అవిశ్వాస తీర్మానం సాంబయ్య ప్రకటన'

సాంబయ్య ఖంగుతిన్నాడు 'సదువు. ఇదేటబ్బా' ఎవడురాశాడు' యింకా సదువు'

' పార్టీ జిల్లా పెద్ద రాఘవ పెద్దలంచగొండి, తాగుబోతుగా అదేపార్టీకి చెందిన సాంబయ్య అనే సభ్యుడు బహిరంగంగా విమర్శించి రాఘవ పదవికి గండం రాబోతోందని ప్రకటించారు '

'అపు సదవక ఇషయం అర్ధమయ్యింది ఎవడు రాశాడు దీనిసిగతరగ నా కొంప ముంచాడు గదరా' సరే అదీ సూత్తాను ముందు ఈ పేపరోడికి ఓ నోటీసు పారేత్తాను

ఇంట్లోకి వెళ్లాడు

'ఏంటి మంజులా ఇట్టా జరిగింది' పేపరు పుచ్చుకుని మంజుల దగ్గరకు వెళ్లాడు


'ఎవడో ఇష్టం లేనివాళ్ళు రాశారు సూడు ఆళ్ల సంగతి తేల్చిపారేస్తాను' పైకి ధైర్యంగా అన్నాడే కాని లోపల కంగారు పడి పోతున్నాడు

జిల్లా పెద్ద రాఘవ దగ్గరకు వెళ్లి తనకేం తెల్దని సెప్పుకోవాలి లేకపోతే సభ్యత్వం ఎగిరి పోద్ది ఎవరూ తనని లెక్క సెయ్యరు సాంబయ్యకు గొప్ప దిగులుగా ఉంది

★ ★ ★ ★ ★


'నమస్కారమండి సాంబయ్యగారు' అరుగు మీద కూర్చుని వున్న సాంబయ్యను గోపాలం పలకరించాడు.

'ఏంటి బాబు ఇలా వచ్చారు' కూర్చోమన్నట్లు



## ఇ'వేమన' పద్యాలు

## అతిగా




అన్న మధికమైన నరయ మృత్యువు నిజం
బన్న మంటకున్న నాత్మనొచ్చు
చంపు పెంపు బువ్వ చాలాదా వెయ్యేల
విశ్వదాభిరామ వినుర వేమ.

కుర్చీ చూపించాడు

'మీతో పని తగిలింది వచ్చాను' గోపాలం చెప్పాడు

'వీరయ్య గారి తాలుక మీకు పని సెయ్యక పోతే ఎట్టాగ సెప్పండి' సాంబయ్య అన్నాడు

'మీరు విశ్వమాత దిన పత్రిక ఆఫీసుకు నోటీసు పంపారట'

'అవును మీ కెట్టా తెల్సింది'"

ఆఫీసు నుండి ఆనోటీసు నాకు వచ్చింది గోపాలం చెప్పాడు

'మీకేంటి సంబంధం'

'ఆ వార్త నేనే రాశాను దాని గురించి నన్ను

## సరదా కిమ్మత్తు

సంజాయషీ అడిగారు' గోపాలం చెప్పాడు

'నువ్వెందుకు రాశావు సంజాయషీ ఇచ్చుకో' సాంబయ్య కోపంగా అన్నాడు

'నేను ఆ పత్రికకు ప్రతినిధిని మీరు చెప్పిన మాటలే గదా నేను రాశాను గోపాలం అన్నాడు

'అదేందయ్యో' నువ్వు గొప్ప తిరకాసు మనిసిలా ఉన్నావు సెప్పొచ్చు కదా నువ్వు పత్రిక మనిసివని ఏదో సరదాకోసం మాట్లాడితే అవన్నీ పేపర్లో ఎక్కిస్తావుటయ్యా? నువ్వేమయినా పెద్దమనిషేనాంట నీ గురించి నా పవరు ఎంత పడిపోయిందో తెల్సా?' గోపాలాన్ని ఉరిమి ఉరిమి చూస్తూ అన్నాడు

'సరదా కోసం మీ చుట్టూ చేరిన మనుషుల్తో మీ నాయకుణ్ణి నోటికొచ్చినట్లు విమర్శించడం పెద్దమనిషి లక్షణమా?' గోపాలం సూటిగా అడిగాడు

'నన్నునిల్తేసి అడిగే ధైర్యం ఎవ్వడికీ లేదు నీ కెక్కడ నుంచి వచ్చింది కబడ్దార్ జాగ్రత్త' కోపంతో ఊగిపోతూ కుర్చీలోంచి లేచాడు

'సాంబయ్య గారు' మీ స్థితిని మీరు మరచి ప్రవర్తిస్తున్నారు మీ ఇష్టం వచ్చినట్లు మీరు ప్రవర్తించడానికి ఇది మీ సొంత విషయం కాదు ప్రజావ్యవస్థకు సంబంధించినది'

'అయితే ఏం సేత్తావంట?'

'రాజకీయం మీకు తెలుసునని నామీద ప్రయోగించకండి ఒక భాద్యత గల సభ్యుడిగా మీ పార్టీ పెద్ద గురించి చవుకబారుగా మాట్లాడడం మీరు సరదా చర్యగా చెబుతున్నారు. పౌరులకు ఆదర్శంగా ఉండాల్సిన మీరు ఇలా ఉండవచ్చా?'

సాంబయ్యకు ఆలోచన ఆగిపోయింది

'మీలా ఆలోచించే రాజకీయ వ్యక్తులకు మా ప్రెస్ ఎప్పుడూ శత్రువుగానే కన్పిస్తుంది సొంతంగా మేము ఏమీ రాయం మీ మాటలే మేము రాసేది' గోపాలం మాట్లాడుతున్నాడు

'మీ ఇష్టం మీరు ఎమి సమాధానం చెబితే అదే రేపు దిన పత్రికలో వస్తుంది' గోపాలం నిర్భయంగా చెప్పాడు

'మిరు ఫలానా అని తెలసి ఉంటే నేను అలా మాట్లాడి ఉండక పోదును' సాంబయ్య జరిగిన, జరగబోయే ప్రమాదాన్ని గుర్తించి అన్నాడు

'ముందు ఒకమాట తర్వాత మరొక మాట, నేనుఫలానా అంటె ఒక విధంగాను, కాకపోతే మరొక విదంగాను మాట్లాడడం మీ ఉద్దేశ్యంలో' గోపాలం ప్రశ్నిస్తున్నాడు

సాంబయ్యకు ఒళ్లంతా చెమటలు పట్టేసింది

'ఈ ఇషయం వదిలెయ్యండి దీనిగురించి నేను ఇరమించుకుంటున్నాను మరెప్పుడైనా రెండు రకాలుగా మాట్లాడడం సెయ్యను మా గొప్ప బుద్ధి సెప్పావయ్యా' అన్నాడు సాంబయ్య

'మా పత్రిక ఆపీసుకు రాస్తున్నాను దిని మీద మీ నుండి ఎటువంటి గొడవా లేదని, మీరు కూడా రాయండి'

సాంబయ్య మౌనంగా ఉండిపోయాడు

"ఇన్నాళ్ళూ రాజకీయం, రాజకీయం అని గొప్ప సంబరపడి పోయాడు తమ తప్పుల్ని ఎత్తి సూపే వాళ్లెవరుంటారని అనుకున్నాడు తేడా వస్తే రాజకీయ వాళ్లకు ఈ పేపరోళ్ళు గొప్పతండా అయిపోతారు అనుకున్నాడు సాంబయ్య

తన సరదా కిమ్మత్తు ఎంతో సాంబయ్యకు తెల్సింది ☐